M1

# దేవీపూజ

ఏయేటిలోని జాబిల్లి తరగలకు మల్లే కదలాడాయి సరోజ నయనాలు. నీటి అద్దంలో సయ్యాటలాడే చందమామ కోసం విసిరిన గాలాలకు మల్లే వరి చూపులు ఆమె మీద నిలిచాయి.

గోరింత సొట్టకూడా లేని కుందనపు బొమ్మపేరు సరోజ! చీర కట్టు చందమామ సరోజ! వొయ్యారాలుపోయే వెన్నెలకుప్ప సరోజ! మాట రాజహంస సరోజ! సృష్టిలోని అందాలన్నిటికీ ఏకైక ఉపమానం ోజ!

ప్రతి రోజూ ఆఫీసుకి ఓ అయిదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే ఆ నపు బొమ్మ. ఆ చందమామ. ఆ వెన్నెలకుప్ప. ఆ రాజహంసి. ఆ దర్యోపమానం— ఈరోజు ఆశ్చర్యకరంగా ఓ అయిదు నిమిషాలు దే వచ్చేసింది. కారణమేమిటబ్బా అని గాలికెరటాలు కుతూహలంగా గుసలు పోయాయి.

....కారణం సరోజకు మాత్రమే తెలుసు!

సింహాసనాన్ని అధిరోహించే సౌందర్యాధి దేవతలా నడిచివెళ్ళి తన ను అలంకరించింది ఆమె. ఆమె చేతినుండి జారిన హేండ్ బ్యాగ్- యరాలి చెప్పుచేతల్లో ప్రొద్దుపుచ్చే పసివాడికి మల్లే బల్లమీద బుద్ధిగా చ్చుంది.

తనకు అభిముఖంగా వున్న సీటువైపు దృష్టి సారించింది సరోజ. టు ఖాళీగానే వుంది. ఆ కళ్ళు అక్కడలేవు. ఆ కళ్ళల్లో అందం.... . అందానికి ప్రతిబింబం వుంటుంది.

అందం ఏదీ? సరోజ! ఈ విషయంలో ఆమెకు ఇసుమంతై
సందేహం లేదు.

శ్రీపతి అంటాడు కదా— పెంపుడు లేడిని చనువుగా ఆలింగ
చేసుకునే రాజకుమారుడిలా ప్రతిరాత్రీ తనను పొదివి పట్టుకుని—'స
మగాళ్ళందరూ నన్ను చూచి అసూయపడతారు ఔనా?'

శ్రీపతి తన బావ! మేనత్త కొడుకు! ఏణ్ణర్థంనుంచీ తన భ

'ఎందుకటా?' అంటుంది తాను.

'నువ్వు నాదానివని!'

'ఫో!' అంటుంది తాను చిరుకోపంతో.

'ఎందుకా కోపం?'

'ఇలాంటి అనాగరికమైన కాంప్లిమెంట్స్ నేను భరించలేను.'

మాటవరసకు తాను అలా అంటుందేగానీ బావ అలాంటి వ
లనటం తనకెంతో యిష్టం. ఎల్లప్పుడూ పొగడ్తలు పొగడపూలై కుర
వుంటే—ఆడబ్రతుకే అతి మధురం!

సరోజ తన చీరవైపు, బ్లౌజువైపు చూచుకొంది. తనకు ఈ ద
అందమా, ఈ దుస్తులకు తానందమా? పువ్వులకు ఫ్లవర్‌వాజ్ అంద
ఫ్లవర్‌వాజ్‌కు పువ్వులందమా? ఆమె సన్నగా నవ్వుకొంది.

ఆమె కట్టుకున్న నాణ్యమైన చీర తన భాగ్యానికి మురిసిపోతున్న
తేటగా వెలిగిపోతోంది. వెనకటి కెవరో ఒక మహారాణి ప్రతిరాత్రీ ఒక
క్కణ్ణి పెళ్ళిచేసుకుని సూర్యోదయమయ్యేసరికి వాడి తల తీయించేది
పాపం, ఈ చీరకేం తెలుసు, సాయంకాలానికల్లా దీనికి ఉద్వాసన తప్ప

ఈ రోజుకోసమని ప్రత్యేకంగా కట్టుకున్న చీర యిది. తాను
రోజూ కట్టుకునే ప్రతి చీరా అందమైనదే! ఈ రోజు కట్టుకున్న
మరింత అతిశయమైనది. నాణ్యతను పడుగు పేకలుగా అల్లి, అంద
రంగరించి అద్దకం వేసిన చీర యిది.

పెళ్ళయిన తొలిరోజుల్లో— ఒక్కొక్క రోజూ హనీమూన్‌లోని
ొక్క మకాములా తోచిన 'పిచ్చి' కాలంలో—బావ ప్రతిసారీ కొత్తగా
గేవాడు? 'సరూ! నేనంటే నీ కిష్టమేనా?'

ప్రేమకోసమే పడిచావాలన్నంత ఉద్రేకంతో గుండెలు ఊగిపోయే
అది. మాటల్లోను చేతల్లోను 'తన సర్వస్వమూ బావే' నన్న ఏకైక
ాన్ని వెల్లడిచేయాలన్న ఆరాటంతో శృంగారం నెరపిన అపురూపమైన
ుమది. కనుక ఏమాత్రం సిగ్గుపడకుండా చెప్పేది 'చెవి కోసుకునేటంత
ష్టం!'

'బావా! నా చెవి తెగిపోతే, ఈ మాట అడగడం మానేస్తావా?'
ేది మళ్ళీ.

'వద్దు వద్దు! అంతపనిచేయకు' అనేవాడు బావ.

నిజంగా బావమీద తనకెంతో మోజు. చీరలమీద కూడా అంతే
ోజు.

చీరలకు మగటిమి లేకపోవడం మేలైంది. వాటికీ, బావకూ ఎప్పుడూ
రం రాలేదు. అతని అందాల తోటకు కంచెలుకదా ఈ చీరలు! బావతో
ృ పేచీయల్లా ప్రొద్దుపోయాకనే! తన ఒంటిమీఁది చీరగా మారిపోవాలం
డు. తన చెంపమీది చుక్కలా అంటుకుపోవాలంటాడు. కొంటెబావ!

మహాలక్ష్మి ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ పార్టనర్—బావ.
ను యితరులతో వ్యాపారం చేస్తాడుగానీ, కట్టుకున్న పెళ్ళాంతో మాత్రం
ు. తనకు డబ్బివ్వడు, తనను డబ్బడగడు. 'నీ జీతం డబ్బులేవీ?' అని
ాడూ చేయిచాచి ఎరుగడు. మంచిభర్త! చీరలు తెమ్మని, టాయిలెట్స్
ుమ్మని తాను అడుగదు. అతని పాలిటికి తాను మంచి భార్య! ఇలా భార్యా
ర్త లిద్దరూ మంచివాళ్ళయి వుండడం యెంతో అరుదు!

ఎదుటి సీటువైపు మళ్ళీ చూచింది సరోజ. బిడారిగుంపు గుడారా
త్తేసిపోయిన మైదానంలా ఆ కుర్చీ ఖాళీగానే వుంది. ఇది చాలా అన్యాయం.

దేవతకోసం భక్తుడు ఎదురుచూడడం న్యాయం. ఈ న్యాయం తారుమా కావడం చిత్రంగానే వుంది.

బావదగ్గర తాను ఏదీ దాచదు. ఇదికూడా దాచలేదు.

'బావా! నీకో సంగతి చెప్పనా?' అంది.

'ఏమిటీ?'

'ఒక భక్తాగ్రేసరుడు నన్ను ఏకాగ్ర చిత్తంతో ఆరాధిస్తున్నాడు.'

'ఎవడా దీనుడు.' అని అడిగాడు బావ.

'మా ఆఫీసులోనే ఓ గుమాస్తా. పేరు గోపాలకృష్ణమూర్తి! ఎదురుగానే కూర్చుని నన్ను ఒఖచుకు తినేటట్లు చూస్తుంటాడు. అందం నలకూబరుడు కూడా అతడికి సాటిరాడు!' చిరునవ్వుని మునిపంట కరచిప బావ ముఖంలోకి చూచింది తాను.

బావకు చీమ కుట్టినట్లయినాలేదు 'అలాగా!' అన్నాడు.

'మరేమనుకున్నావు? గాలికెగిరే జిల్లేడుగింజను చూశావా? అది కాయనుకో! పిచ్చికగూడు గడ్డమనుకో! అతడి పంట్లాం లాంటిదే బ బుడక్కల వాళ్ళు కూడా తొడుక్కుంటారు. అతడి చొక్కా భారత పటం అనుకుందాం. రెండు భుజాలమీదా రెండు చిరుగులుంటాయి. ఒక బాంగ్లాదేశ్, మరోటి పాకిస్తాన్. అన్నిటికంటే చిత్రమైనవి అతని కళ కిటికీ అద్దాల వెనుక మసగ్గా కనిపించే నీడల్లా వుంటాయి, అవి. స్వర్గం ఏడుపులే వుండవట. స్వర్గానికి వ్యతిరేకపదం గోపాలకృష్ణమూర్తి ముఖ అందులో నవ్వు వుండదు. అతడికి క్షురకర్మ చేయించి, తలంటు పోయిం పీ బట్టలు ఒక జత తొడిగించి, చమురురాసి తల దువ్వి, కితకితలు నవ్విస్తే—అప్పుడు అతని అందమంతా బయటపడుతుంది. అతన్ని చూ లని నీకు వేడుగ్గా వుంటే చెప్పు—ఎప్పుడైనా మనింటికి ఆహ్వానిస్తాను.'

'యూ, నాటీ గర్ల్! ఎందుకతడితో చెలగాటమాడతావు. పాప అన్నాడు బావ.

ప్చ్! రానురాను బావలో సరసం తగ్గిపోతోంది. అలా తగ్గిపోవడాన్ని ఏమంటారు? అరసమా, విరసమా?

ఎదుటవున్న సీటే గోపాలకృష్ణమూర్తిది!

సంవత్సరం క్రితం యిక్కడ తాను ఉద్యోగంలో ప్రవేశించింది. ఆ మొదటిరోజే తన వుత్సాహమంతా వడదెబ్బ తగిలిన గులాబీరేకులా వడలి పోయింది. క్లాసులో పిల్లలు అటెండెన్సు నెంబర్ల ప్రకారం వరసగా కూర్చో వలసి వస్తే, కురుపులు లేచి ఒళ్ళంతా గోక్కుంటున్న పిల్ల పక్కన కూర్చున్న అమ్మాయికి మనస్సెలా వుంటుంది! ఎదురుగా కూర్చున్న గోపాలాన్ని చూచి తాను మనస్సులోనే అసహ్యించుకొంది.

నెల తిరక్కముందే—గోపాలం పనిగట్టుకుని తనవైపు చూస్తున్నా డన్న సంగతి కనిపెట్టింది. హెడ్ క్లర్కు రోజుకు నాలుగుసార్లు టీ తెప్పించు కుని త్రాగుతాడు. ఫైళ్ళలోంచి తొంగిచూస్తాడు. తృప్తిగా టీ త్రాగుతాడు. ఖాళీగ్లాసు బల్లమీద పెట్టి, మళ్ళీ ఫైళ్ళలో మునిగిపోతాడు. గోపాలం టీ త్రాగడు. తన ముఖాన్ని, తన చెంపల్ని, తన కంఠాన్ని, తన భుజాల్ని, తన బ్లౌజును, తన చీరను తదేకంగా చూస్తాడు. హెడ్ క్లర్కు టీ తాగి నంతసేపు అలా చూస్తాడు. తరువాత ఫైళ్ళలోనికి జారిపోతాడు.

అతనలా చూస్తున్నప్పుడల్లా తనకు ఒంటిమీద చీమలు పారాడినట్లుం దేది...తరవాత గోపాలం గారడీవాడైనాడు. అతని బల్లమీద ఒక వింత తిష్టవేసింది. ఆ వింత తన చూపుల్ని రోజూ ఆకర్షించేది. 'నా గుప్పిట్లో ఏముందో చెప్పుకో చూద్దాం!' అంటే యెవరికి మాత్రం కుతూహలం రేకెత్తదు! వింత చూడాలన్న తపన ఆడదానికి తోబుట్టువు కదా?

గోపాలం తనవైపు చూచేవాడు. చిన్న కాగితంముక్క తీసుకుని అందులో ఏదో వ్రాసేవాడు. దానిమీద పేపర్ వెయిట్ వుంచి, తన పనిలో లీనమయ్యేవాడు. అప్పుడప్పుడూ ఆ కాగితంలోకి చూచేవాడు.

ఆ కాగితంలో ఏముంది?

గోపాలం తనను చూచి బొమ్మగీచాడా? తనమీద కవిత్వం వ్రాశాడా? 'సరూ? నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. కనికరించకపోతే బండకట్టుకుని బావిలో దూకేస్తాను.' అంటూ ప్రేమలేఖ వ్రాశాడా? అదేనేమో? దాన్ని తనకు అందించటానికి దమ్ములుచాలక మూలిగి చస్తుంటాడు!

'అయ్యో గోపాలకృష్ణమూర్తీ! నన్ను చూసి ఆ కాగితంలో ఏం రాశావు?' అని ఎలా అడుగుతుంది తాను? అడిగిందే చాలనుకుని ఆ ప్రణయ లేఖనో, ప్రళయలేఖనో అమాంతం తన చేతుల్లో కుక్కి, పక్కికిలించేస్తే తానేం కావాలి?' మొత్తానికి కొరకరాని కొయ్యే అయి కూర్చున్నాడు యీ గోపాలకృష్ణమూర్తి.

ఎలాగైతేనేం, ఒక రోజు ఆ యింద్రజాలాన్ని ఛేదించగలిగింది తాను. లంచ్ టైంలో—ఎవరూ లేనిసమయం చూచి అతని బల్లమీది కాగితం ముక్కను హస్తగతం చేసుకునేసింది.

అందులో ఏముంది? తన గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. ఏమంటాడు గోపాలకృష్ణుడు? సఖియా—అంటాడా? చెలియా—అంటాడా? ఏమీ అనలేదు. పరుగెత్తి పొదలో దాగిన కుందేలులా తనగుండె సేద తీర్చుకొంది.

కోవెలలాంటి శరీరంలో దీపంలాంటి ఆరోగ్యం! వెన్నెలలాంటి అందానికి ఆకాశంలాంటి చీర!

తనకు సిగ్గువేసింది. గోపాలం తన శరీరాన్ని వర్ణించాడు. తన అంగ సౌష్ఠవాన్ని వర్ణించాడు. తన అందాన్ని వర్ణించాడు. తన చీరను వర్ణించాడు. ఆ రోజు నీలం రంగు చీర కట్టుకొంది తాను.

ఆ రోజునుంచీ వీలు చిక్కినప్పుడల్లా ఆ కాగితాలను సేకరించింది. కొత్తబట్టలు బిల్లులా—అన్నీ తన ఉడుపులను గురించిన వివరాలే. వాటిలో మచ్చుకొకటి; 'వన్నెబంగారం లాంటి ఒంటికి చాక్లెటు రంగు షిఫాన్ చీర,

చాలా బాగుంది. ధర ఎంతో? ఒక బలవంతుడు ఏనుగు మీద నిలబడి రత్నాన్ని పైకివిసిరితే అది ఎంత పైకిపోతుందో అంత ఎత్తు ధరేమో!'

చివరి కాగితం పదిరోజుల క్రిందటిది—'గ్రిగేరియన్ పద్ధతి మేరకు సంవత్సరానికి చీరలు మూడువందలా అరవై అయిదు. లీపు సంవత్సరానికి మూడువందలా అరవై ఆరు!'

ఆ రోజు అతని మీద కోపం అంకురించి, అది వటవృక్షమై ఊడలు దిగేసరికి రాత్రి పన్నెండు గంటలయింది. డాబా మీద పడుకుని బావను అడిగింది. 'బావా! నా కెన్ని చీరలున్నాయో చెప్పు చూద్దాం!'

అతను కొంతసేపు ఆలోచించి యిలా అన్నాడు; 'ఆకాశంలో ఎన్ని చుక్కలున్నాయో అన్ని. నువ్వు లెక్కపెట్టుకో; నేను నిద్ర పోతాను.'

ఆకాశంలోకి చూచింది తాను. అబ్బ! ఎన్ని చుక్కలు; అన్ని చీరలు పెట్టుకోవడానికి ఎంత పెద్ద బీరువా కావాలి!

'అయ్యో గోపాలం! నీకింకేమీ పనిలేదా! పరస్త్రీలను చిత్తం వచ్చినట్లు వర్ణిస్తూ కూర్చుంటే వూరుకుంటారనుకున్నావా? నీకు అక్క చెల్లెళ్ళు లేరా? నిన్ను ఆడది కనలేదా? ఎవతె ఏ చీర కట్టుకుంటే నీ కెందుకు. నా కెన్ని చీరలున్నాయో నా మొగుడే లెక్కపెట్టలేక పోయాడు. నీ కెందుకొచ్చిన దురద! వుండు, నీ పని రేపు చెబుతాను' అనుకుంటూ నిద్రపోయింది.

మరునాడు గోపాలం ఆఫీసుకు రాలేదు, పదిరోజులు సెలవు పెట్టాడని తెలిసింది.

ఆ పదిరోజులూ గడిచిపోయాయి. ఎందుకు సెలవుపెట్టాడు గోపాలం? ఎలా గడిపాడు? ఎక్కడ కూర్చున్నాడు? ఎవరిని చూస్తూ కూర్చున్నాడు? .... ఆశ్చర్యంగానే వుంది.

తనకు మాత్రం పదిరోజులు దొర్లేసరికి పదివారాలు గడిచినట్టుగా వుంది. దూర ప్రాంతానికి బదిలీ అయిపోయినంత నిరుత్సాహంగా వుంది. ఉద్యోగ విరమణ చేసిన పంతులుగారు ఇంట్లో కూర్చుని, ఆకతాయి పిల్లలతో

తాను వేగిన రోజుల్ని నెమరు వేసుకుంటున్నట్లుగా వుంది. ఎదుట గోపాలం లేడు. ఆ ఆరాధన లేదు, ఆ అభినందనలు లేవు.

ఈ రోజు గోపాలం వస్తాడు. అతన్ని దుయ్యబట్టాలన్న ఆగ్రహం కొండెక్కిపోయింది. ఆకాశమంత బీరువాలోంచి ఈ చీరను ఎన్నిక చేసి కట్టుకొంది. అయిదు నిమిషాలు ముందుగానే ఆఫీసులో వాలింది.

మనస్సును ఎక్కడికో పంపి, ముఖాన్ని ఫైలు మీదికి వంచిన సరోజకు లోపలి గదిలో నుండి మేనేజరుగారి కేకలు వినిపించాయి. ఆమె తలపైకెత్తింది. మేనేజరు ఎవరినో మందలిస్తున్నాడు. హెడ్‌క్లర్కు కళ్ళలో సానుభూతి తొంగి చూస్తోంది. తక్కిన గుమస్తాల ముఖాల్లో నవ్వులు మెరుపు తీగల్లా వంకరటింకరగా కదులుతున్నాయి. గోపాలం ఆఫీసుకు వస్తే మామూలుగా ఏం జరగాలో అదే జరిగింది.

సరోజ చేతిరుమాలుతో సున్నితంగా ముఖం తుడుచుకుంది. కురులు సవరించుకొంది. పైట సర్దుకొంది. స్వింగ్‌డోర్స్ వైపు చూపులు నిలిపింది.

స్వింగ్ డోర్స్‌ను నెట్టుకుని ఒక ఆకారం ప్రత్యక్షమైంది. గాలికెగిరే జిల్లేడు గింజలాంటి తలకాయ. పిచ్చిక గూడులాంటి గడ్డం. బుడబుడక్కలవాడి పంట్లాం, ముక్కలైన దేశపటంలా వున్న చొక్కా. నవ్వులేని ముఖం — అమ్మయ్య. ఎన్నాళ్ళకొచ్చావయ్యా గోపాలకృష్ణయ్యా.

వంచిన తల పైకెత్తకుండా తన సీటువద్దకు నడిచాడు గోపాలం. ఏనాడో దేశాలవెంబడి వెళ్ళిపోయి ఏండ్లుగడిచిన తర్వాత ఇల్లు చేరుకున్న మొగుణ్ణి కావిలించుకుని గొల్లుమనే పతివ్రతాశిరోమణిలా అతని కుర్చీ అతనికి స్వాగతం పలికింది.

ఎదురుగా గోపాలం. అతని గడ్డం బాగా పెరిగిపోయి కోతులు దులిపి పారేసిన పిచ్చికగూడులా చిందరవందరగా వుంది. అతని చూపులు గునపాల్లా ఫైళ్ళలో దిగబడిపోయాయి.

కాలానికి రెక్కలొచ్చాయి. సరోజ చేతిగాజుల గలగలలతో, చీర పచ్చెళ్ళ జరజరలతో, శ్రవణ పేయమైన పొడిదగ్గులతో—కాలం గజ్జెలగుర్ర మైంది. గోపాలం చేతిలోని కలంలా కళ్లు మూసుకుని పరుగెడుతోంది.

సరోజకు ఆశాభంగమైంది. నిస్పృహ ఎక్కువైంది. సాయంకాలం లోపున ఐదారు గ్లాసులు టీ తాగాడు హెడ్‌క్లర్కు. గోపాలం ఒక్కసారి కూడా తల పైకెత్తలేదు. అందమైన మూవీ చిత్రంలాంటి తననుచూచి వ్యాఖ్యానం వ్రాయలేదు.

లంచ్‌టైంలో ఆఫీసుగది ఖాళీ అయినప్పుడు అతని బల్లమీద చూచింది. విష్ణుమూర్తి మీద అలిగి వెళ్ళిపోయిన ఆదిలక్ష్మిలా ఆ కాగితం దర్శన మీయలేదు. బోసిపోయిన వైకుంఠంలా వుంది ఆ బల్ల. సామ్రాజ్యాన్ని పోగొట్టుకున్న చక్రవర్తినిలా సరోజ దిగులు పడిపోయింది.

ఐదుగంటలైంది. ఋషి పుంగవుడి తపస్సును భంగించలేక పోయిన అప్సరసలా ఖిన్నవదనంతో ఆఫీసునుండి బయటపడింది సరోజ. రోడ్డుమీద ఆగింది.

గోపాలాన్ని ఒకమాట అడగాలి. 'నా వైపు ఎందుకలా చూస్తావు?' అని కాదు! 'ఈ రోజు ఎందుకు కన్నెత్తి చూడలేదు?' అని. ఎలా? భలే చిత్రమైన మనిషి ఈ గోపాలం.

అందరూ వెళ్ళిపోయిన తరువాత—కాలంమీద ధ్యాసలేని గోపాలం తలవంచుకుని బయటికి నడిచివచ్చాడు.

కంఠాన్ని చేతితో రుద్దుకుంటున్న సరోజ—అతడు దగ్గరికి రాగానే 'గోపాలంగారూ!' అంది.

అతడు తల పైకెత్తాడు. ముసురు పట్టుకున్న ఆకాశంలోని సూర్య బింబంలాంటి కళ్ళు. పాతబడిపోయిన బ్యాటరి సెల్సులోనుండి ప్రాకివచ్చే గ్రుడ్డి వెలుతురులాంటి చూపులు.

బాగా రిహార్సలు వేసుకున్న మాటల్ని అప్పజెప్పింది సరోజ. 'మిమ్మల్ని టీకి ఆహ్వానిస్తున్నాను. నాతో మా యింటికి రండి!'

గోపాలం ముఖం మీద—సంతోషం కోసం చిరునవ్వు కోసం వెతికిందామె. అబ్బే. ఆ ముఖం మీద పూరిగడ్డిలాంటి వెంట్రుకలు మొలుస్తాయి గానీ, పువ్వుల్లాంటి నవ్వులు పూస్తాయా?

'అబ్బే! ఎందుకండీ?' అన్నాడతను.

'ప్లీజ్!'

రోజూ ఆమె బస్సును పావనం చేసేది. ఈ రోజు 'ఇదిగో టాక్సీ!' అంది.

'బస్సులున్నాయి కదండీ?' అన్నాడు గోపాలం.

అతను మాట్లాడడం తనకొక విజయంగా భావించింది సరోజ. 'గెస్టుతో బస్సులోనా వెళ్ళడం? కప్ప ఎలుక తాడు కట్టుకుని యేరు దాటినట్లుంది. చేయీచేయీ పట్టుకుని తిరణాలలో జొరబడినట్లుంటుంది.'

ఇద్దరూ టాక్సీలో కూర్చున్నారు. టాక్సీ ముందుకు కదిలింది.

గోపాలం తల వంచుకున్నాడు.

'గోపాలంగారూ! మీకు మా వారు తెలుసా?'

'తెలియదండీ!'

'పరిచయం చేస్తానుండండి. సరిగ్గా మనం వెళ్లేసరికి యింటి దగ్గరే వుంటారీరోజు. ఇవాళ సినిమాకు వెళ్ళాలనుకున్నాంలెండి. మా వారు చాలా మంచివారు. ఎప్పుడూ నా మాట కాదనరు.'

....సరోజ ఆశ్చర్యపోయింది. తన కళ్ళను, చెవులను నమ్మలేకపోయింది. గోపాలం చిరునవ్వు నవ్వాడు. విరిగిపడ్డ పాలకోవా బిళ్ళంత చిన్న చిరునవ్వు!

వికసిత నయనాలతో అతని అవనత ముఖం వైపు చూసిందామె.

'నవ్వుతారెందుకు?' అంది.

'అది నవ్వుకాదు, సంతోషం.'

'అదే. ఎందుకా సంతోషం.'

'మీ అదృష్టానికి అసూయపడమంటారా? నాకు చేతకాదు.'

అతన్ని ఆ మాట అడిగేయాలనిపించింది. 'ఈ రోజు ఎందుకు మీరు ా వైపు చూడటం లేదు' అని. ఒక ఆడది—అందులోనూ తన లాంటిది-ుంటే పరువు ప్రతిష్టలు కలది—ఒక పరాయి మగవాణ్ణి అలా అడగడం ాగుంటుందా....నోటిదాకా వచ్చినమాట నాలుక పైనే కరిగిపోయింది.

ఈ పాటికి బావ యింటికి వచ్చి వుంటాడు. తన కోసం ఎదురు ూస్తూంటాడు. బావకు ఒక పొడుపు కథను తీసుకు వెడుతున్నది తాను. బావా! ఈయనెవరో చెప్పుకో చూద్దాం' అని అడగాలి! 'ఓహో, గోపాల ృష్ణమూర్తిగారా!' అంటూ ఇట్టే కథవిప్పేస్తాడు బావ.

టాక్సీ ఓ అందమైన మేడదగ్గర ఆగింది—కాదు—టాక్సీలో ూర్చున్న సరోజ దగ్గరకు మేడే వచ్చి ఆగింది. ఆమె టాక్సీ దిగింది. పుస్త ంలో కూర్చున్న వేమనయోగిలా గోపాలం టాక్సీలో కూర్చుని వున్నాడు.

'దిగండి! ఇదిగో, మా ఇల్లొచ్చింది!'

అతను దిగాడు.

ఆమె గబగబా మేడలోపలికి వెళ్ళింది.

అతను మేడ ముందర నిలబడ్డాడు.

'లోపలికి రండి!'

అతను మెట్లెక్కి లోపలికి వెళ్లాడు.

'ఈ గదిలో కూర్చోండి! ఇప్పుడే వస్తాను' అంటూ ఆమె లోపలికి ెళ్ళింది.

'అత్తయ్యా! బావ వచ్చాడా?'

'ఆ అలవాటు మానుకోనంటా వేమిటే, పెళ్ళయి ఇన్ని రోజులవు ున్నాయి కదా? ఇంకా వచ్చాడా పోయాడా-చిన్నపిల్లలా!'

'బావ వచ్చాడా, లేదా?' అంది సరోజ మొండిగా.

'లేదమ్మా?'

సరోజ ముఖం కడుక్కొని తువ్వాలుతో తుడుచుకుంటూ గదిలో వెళ్ళింది. గోపాలం సోఫాలో కూర్చునివున్నాడు. ఒకటో తరగతి పిల్ల జ్ఞాపకానికి వచ్చారామెకు. న కు గడిస్తే వి, అదిగో, సోఫాలో కూర్చున్న గోపాలంలాగ వుంటుంది 'వి'.

ఆమె తన రిస్టువాచీలోకి ఓ మారుచూచి 'పాటవింటారా,' అంది ఆమె పాడలేదు. రేడియో ట్యూన్ చేసింది.

'ఇది మా డ్రాయింగ్ రూమండీ! ...బాగుందా?'

'డ్రాయింగ్ రూమ్' బాగుండదామరి, 'ఈ మంచుకొండ తెల్ల వుందా?' అనేది కూడా ఒక ప్రశ్నేనా?

సరోజ రెండు కప్పుల్లో టీ తెచ్చింది. టీపాయ్ మీద పెట్టింది. ఒ కప్పు తాను అందుకుని 'టీ తీసుకోండి!' అంది. గోపాలం రెండో కప్ప అందుకున్నాడు.

ఇంటి ముందర సైకిలు ఆగింది.

ఒక కుర్రాడు గది గుమ్మంవద్ద నిలబడ్డాడు. ఉత్తరం అందచేసి వె పోయాడు. ఇంటికి రావటానికి శ్రీపతికి తీరుబడి చిక్కలేదు. సరోజ తిన్న థియేటరుకు బయలుదేరితే, తాను ఆమెను అక్కడే కలుసుకోగలడు.

'సారీ గోపాలంగారూ! ఈ రోజు మా బావను మీకు పరిచయంచేయ లేక పోతున్నందుకు చింతిస్తున్నాను.'

'అబ్బే! అవసరం లేదులెండీ! మీ మేడను చూశాను, చాలు?'

'అంటే?'

'మరేంలేదు. ఆడవాళ్ళు గుడిసెల్లోనూ వున్నారు, మేడల్లోన వున్నారు. చెట్లకింద కూడా వున్నారు. ఇల్లాలిభర్త ఎంతటివాడో ఆ ఇంటి చూస్తేనే తెలుస్తుంది.'

'చాలా చక్కగా చెప్పారు!' అంది సరోజ.

'ఇక నేను సెలవు తీసుకుంటానండీ! మీ ఆతిథ్యానికి థాంక్స్!'
ంటూ పైకి లేవబోయాడు గోపాలం.

ఆమె ఒక్కక్షణంపాటు కంగారుపడింది. 'ఉండండి? క్షణంలో
స్తాను.' అంటూ లేచి లోపలికి వెళ్ళింది.

ఐదు నిమిషాల్లో మరలివచ్చి అతని ఎదుట నిలబడింది.

'ఇలా చూడండి!'

చిప్పలో ముడుచుకున్న తబేలులా తలపైకెత్తాడు గోపాలం.

పాపం, సరోజసిగ్గు విడిచేసింది. 'ఈ చీర బాగుందా, ఇంతకుముందు
ట్టుకున్న చీర బాగుందా?'

గోపాలం తటపటాయించాడు. 'ఇంతకు ముందు ఏ చీర కట్టుకున్నారు
రు?'

సరోజకు అరికాలిమంట నెత్తికెక్కింది. కూరిమి చెడినప్పుడు
ప్పుడో చేసిన తప్పులన్నీ తిరగదోడే ఉడుకు మోతులా డ్రాయరు సొరుగు
గి, అతను వ్రాసిన కాగితం ముక్కలన్నిటినీ తీసి, అతని ఒడిలోకి విసి
ది. 'దీనికేం సమాధానం చెబుతావు' అంది చాకులాంటి స్వరంతో.

అతను ఆ కాగితాల్లోకి చూస్తూ, మంచులో తడిసి బిరుసెక్కిన ఎండు
కులా కూర్చుండిపోయాడు.

'చెప్పండి! బెల్లంకొట్టిన రాయిలా కూర్చున్నారేం?'

గోపాలం ఉలిక్కిపడి, తల పైకెత్తాడు. ఆమె కళ్ళలోకి సూటిగా,
తగా చూశాడు. తలవంచుకున్నాడు. మళ్ళీ తలపైకెత్తి ఆమె కళ్ళలోకి
శాడు. చిరునవ్వు నవ్వాడు. సరోజ కోపం కరిగిపోయేలా నవ్వాడు.

'ఏ థియేటరుకు వెళ్ళాలి మీరు?'

చెప్పిందామె.

'ఇక్కడికి దగ్గరేకదా? నడిచే వెళతారా?'

'ఊఁ?'

'ఆ దారిలోనే మా యిల్లు. మీకు అభ్యంతరం లేకపోతే—మీ వి
వైన కాలంలో ఒకటి రెండు నిమిషాలు మా యింటికి రావడానికి వెచ్చిం
గలరా? అక్కడ చెబుతాను మీకు సమాధానం.'

ఆమె కళ్ళల్లో సందేహం కదలాడింది.

గోపాలం మళ్లీ అన్నాడు. 'మీరు సందేహించవలసిన పనిలేదు. నాకి
పెళ్ళయింది. ముగ్గురు పిల్లల తండ్రిని.'

'సరే! పదండి!'

ఇద్దరూ వీధిలోకి వచ్చి రోడ్డుమీద నడవసాగారు. కొంతదూరం అల
నడిచాక, ఒక సన్నటి ఇరుకు వీధిలోకి దారి తీశాడు గోపాలం. వరద వెల్ల
వలో కొట్టుకుపోయిన చెత్తా చెదారమంతా ఒక్కచోట మేటుపడ్డట్టు అడ్డ
దిడ్డంగా, క్రిందమీదుగా క్రిక్కిరిసిపోయిన యిరుకుటిండ్లు. మనుషుల పాద
లను ముద్దిడుకోవాలన్న ఉబలాటంతో దారిలోనే తిష్టవేసిన పెంటకుప్పలు
ముక్కు బద్దలయ్యే కంపు కాలువలు. వీధిలో ఆడుకుంటున్న పిల్లలమీద
కూర్చుని స్వారీచేసే అపరిశుభ్రత. పెళ్ళియింటిముందు ఎంగిలి విస్తరాకులకోసం
కుక్కలు కొట్లాడుకున్నట్లు వీధి కొళాయి దగ్గర చెవులు గింగురులెత్తే కోలా
హలం. బండబూతులు. దిక్కులేని పండు ముసలివాడు చావుమంచంమీద
పడుకుని, మెలికలు తిరిగిపోతున్నట్లుగా వుంది ఈ వాతావరణం.

'అబ్బ! ఇక్కడ మనుషులెలా వుండగలరు?' అంటూ బుగ్గ నొక్కు
కుంది సరోజ.

'ఉండలేరు. మనుషులు ఉండలేరు! ఉండగలుగుతున్నవాళ్లు మనుషులు
కారు.'

సందుగొందుల వెంబడి నడిచి. పైకప్పు అలలు అలలుగా వంగిలేచిన
ఓ పాత పెంకుటింటి ముందర ఆగాడు గోపాలం. ఒక ఎనిమిదేళ్ళపిల్ల గవాక్షం

ఃర కూర్చుని 'భారతదేశము నా మాతృభూమి. భారతీయులందరు నా సహో
రులు' అంటూ ప్రతిజ్ఞాపాఠం చదువుకుంటోంది. ఆరేళ్ళ కుర్రాడొకడు
రపలో కూర్చుని కాగితాలు చింపి పోగెడుతున్నాడు. వాడు తల పైకెత్తి
ొమ్మలు చేస్తున్నాను. కాయితం బొమ్మలు' అన్నాడు.

'లోపలికి రండి!' అన్నాడు గోపాలం.

సరోజ లోపలికి నడిచింది.

రెండు గదుల యిల్లు అవి. ఒకటి వంటగది. రెండోది వంటగదికాదు.
ాయింగ్ రూముకూడా కాదు. ఆ యింటిలో విసురుగా నాలుగడుగులు
ే స్తే, ముఖం గోడకు బాదుకుంటుంది.

వంటగదిలో ఒక ముసలామె పొగలో ఉక్కిరి బిక్కిరై
ోతోంది. ఆమె వీపుమీద వాలిన మూడేళ్ళ కుర్రాడొకడు చెంగున గెంతి,
'నొచ్చారు, నానొచ్చారు' అంటూ పరుగెత్తుకొచ్చాడు. వాడు తెల్లటి గోచీ
ట్టుకున్నాడు. గోపాలం కాళ్ళకు చుట్టుకుపోయి, 'నానోయ్! నానమ్మ గోచీ
ట్టింది. బాందా?' అన్నాడు.

'చాలా బాగుంది!' అన్నాడు గోపాలం.

అందాకా పాఠం చదువుకుంటున్న పిల్ల పుస్తకం మూసి లేచి
ంచుంది. 'నాన్నా! ఇంటివాడొచ్చి....'

'కేకేలేసి పోయాడా?'

'ఊఁ!'

'నిలబడ్డారేమండి. కూర్చోండి!' అంటూ స్టూలు లాగాడు గోపాలం.

'వీళ్ళు మీ పిల్లలేనా?' అంటూ స్టూలుమీద కూర్చుంది సరోజ.

'నీ పేరేమిటమ్మా?' అని అడిగింది పెద్ద పిల్లను.

'రత్నమాల!'

'నీ పేరు బాబూ?' అని అడిగింది రెండోవాణ్ణి.

'మాణిక్యం.'

అడక్కుండానే తన పేరు చెప్పాడు గోపీ పాతరాయుడు....'
పేలు ఏమాదిరి.'

'ఏమాదిరా?'

'అంటే—హేమాద్రి అన్నమాట!' అంది రత్నమాల.

హేమాద్రి అంటే బంగారు కొండ కదూ? మంచి పేర్లే!—అ
కుంది సరోజ.

'పో బాబూ! అడుక్కో పోండమ్మా!' అన్నాడు గోపాలం. పిల్ల
ముగ్గురూ వీధిలోకి వెళ్ళిపోయారు.

సరోజకు ఆ స్టూలుమీద కూర్చోవడం యిబ్బందిగానే వుంది. ఆ
మీటర్‌గేజ్ రైల్వే బోగీలా వూగుతూ వుంది. ఆ స్టూలుకంటే తన చీర చా
విలువైనది కదా?

ఆ గది అంతా కలయజూచింది సరోజ. దండెంమీద రెండు మూ
చింకిచీరలు వ్రేలాడుతున్నాయి. గూటినిండా ఖాళీ సీసా లున్నాయి. గోడవీ
ఒక ఫోటో ఉంది.

సరోజ లేచి ఆ ఫోటో వద్దకు నడిచింది. అందులో యిద్దరున్నా
ఒకరు—గోపాలం. గోపాలం అందంగా వున్నాడు. పొగరెక్కిన క
పుంజులా వున్నాడు. అతని పక్కనవున్న యువతి కళ్ళు సిగ్గుతో బరువ
వున్నాయి. ఆమెను కన్నార్పకుండా చూడసాగింది సరోజ.

'ఎవరిమో? మీ ఆవిడా?'

'ఔనండీ?'

'చాలా బాగుంది!'

'ఔను, చాలా బాగుంది!' అన్నాడు గోపాలం.

సరోజ విడ్డూరంగా అతనివైపు చూచింది.

అతని పెదవులు వణుకుతున్నాయి. గతంలోకి జారిపోయే మనస్సు
చూపులు లోతుకు పోయాయి.

దే వీ పూ జ

'పెళ్ళయిన కొ త్తలో తీయించుకున్న ఫోటో అది. ఇలా చు
ఈ దండెం మీదున్న చింకిచీరలు ఆమెవే! ఆ గూటిలో ఖాళీ
చూశారా? వాటిలోవున్న మందులన్నీ ఆమె వాడేసింది. సరోజగారూ!
దేవతను పూజిస్తున్నాను. నా గుండెలో ఆమెకు పీట వేస్తాను.
రాగంతో ఆమెను అభిషేకిస్తాను. నేను చేయగలిగింది అంతే! నా
అలంకారాలు లేవు. ఆమె కంటిలో వెలుగులేదు. తేరులో వూరేగే
మంగళ విగ్రహాన్ని చూస్తే నాకేమనిపిస్తుందో తెలుసా? నేను కొలి
హంలో ఆ కాంతులన్నీ వుండాలనిపిస్తుంది. ఆ అలంకారాలన్నీ
పిస్తుంది. ఈ దృష్టితో ఉత్సవ విగ్రహాన్ని చూడటం తప్పా?....'
గొంతు బొంగురుపోయింది.

సరోజ ప్రతిమలా నిలబడిపోయింది. గోపాలం భార్యకోస
కళ్ళు వెతుకుతున్నాయి, 'ఆమె ఎక్కడ?' అని అవి గోపాలాన్ని
తున్నాయి.

గోడకు ఆనుకుని నిలబడ్డ గోపాలం నేలమీదికి జారాడు.

'ప్రపంచంలోని అందాలకు నా దృష్టిలో విలువ పోయింది. వ
తేరి చూడాల్సిన అవసరం కూడా దాటిపోయింది. పదిరోజుల క్రింద
టల్లో కన్ను మూసింది నా దేవేరి. ఆమె చింకి చీరతోనే....చింకి....
వెళ్ళిపోయింది సరోజమ్మా!'

సరోజ అనిమిషురాలైంది.

వెచ్చటి కన్నీటిబొట్లు రెండు కుందనపు బొమ్మ కనుకొ
ముత్యాలై నిలిచాయి.